


# కరపత్రం

SINCE 2014

గురువారం మే 29 2025 | సంపుటి :0 | సంచిక :224 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4

## నేరస్థులూ ఖబడ్దార్.. నా దగ్గర ఎవరి ఆటలూ సాగవు:



కడప

పార్టీలోకి వలస పక్షులు వస్తాయ్.. పోతాయ్.. నిజమైన కార్యకర్త శాశ్వతంగా ఉంటాడు అని తెదేపా అధినేత, ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. రెండో రోజు మహానాడు లో చంద్రబాబు ప్రసంగించారు. "నేరస్థులూ ఖబడ్దార్.. నా దగ్గర ఎవరి ఆటలూ సాగవు. కోవర్టుల పట్ల జాగ్రత్తగా ఉండాలని కార్యకర్తలకు చెబుతున్నా. నేరస్థులు చేసే కనికట్టు మాయపై అందరూ అప్రమత్తంగా ఉండాలి. కోవర్టులను పార్టీలోకి పంపాలనుకుంటే మీ ఆటలు సాగవు. సోషల్ మీడియాలో ఆడబిడ్డలపై దుష్ప్రచారాలు చేస్తే సహించం. ఆడబిడ్డలపై అసభ్యంగా ప్రవర్తించే వారికి అదే చివరి రోజు అవుతుంది" అని చంద్రబాబు అన్నారు"వివేకా హత్య కేసు విషయంలో నాలాంటి నాయకుణ్నే మోసం చేయగలిగారు. గుండెపోటుతో వివేకా చనిపోయారని ప్రచారం చేశారు.. అందరిలా నేనూ నమ్మాను. సాయంత్రానికి గొడ్డలిపోటు విషయం బయటకి వచ్చింది. నాపై నెపం వేసేందుకు దుష్ప్రచారాలు చేశారు" అని చంద్రబాబు మండిపడ్డారు.

# విద్యార్థుల జీవితాలతో ఆడుకున్న బిఆర్ఎస్



- ఉద్యోగాలు ఇవ్వకుండా నిరుద్యోగులకు మోసం
- కెసిఆర్ కుటుంబంలో మాత్రం అందరికీ ఉద్యోగాలు
- కాంగ్రెస్ వచ్చాక 15 నెలల్లో 55 వేల ఉద్యోగాల భర్తీ
- బిఆర్ఎస్ నేతలు కనిపిస్తే ఎక్కడిక్కడ నిలదీయండి
- చదువుతోనే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని హితవు
- ఎస్సీ గురుకుల టాపర్లకు బహుమతులు అందించిన రేవంత్

గత బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో ఆడుకుందని, ఉద్యోగాలు ఇవ్వకుండా అడ్డుకున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండపడ్డారు. తమ ఇంట్లో ఉద్యోగాలు వస్తే చాలనే ధోరణిలో నిరుద్యోగులను మోసం చేసిందని అన్నారు. తమ ప్రభుత్వం హయాంలో మెరుగైన వైద్యం అందిస్తున్నామన్నారు. గతంలో కేసీఆర్ కుటుంబ సభ్యులకు మాత్రం ఉద్యోగాలు వచ్చాయని ఆయన వ్యంగ్యంగా అన్నారు. తెలంగాణ వస్తే.. ఉద్యోగాలు వస్తాయని భావించిన యువత ఆశలపై నీళ్లు చల్లారు. మాజీ సీఎం తన ఇంట్లో ఉద్యోగాలు ఇచ్చుకున్నారు గానీ, రాష్ట్రంలోని పేదలకు మాత్రం ఉద్యోగాలు ఇవ్వలేదు. తన ఇంట్లో వాళ్లు ఒక చోట ఓడిపోతే మరోచోట పదవులు ఇచ్చి ఉద్యోగాలు ఇచ్చుకున్నారు. ఈ ప్రభుత్వం ఏర్పడిన 15 నెలల్లోనే 55వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసింది. ఇంకా ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువత సంఖ్య లక్షల్లో ఉంది. పేజి 3లో

## జీడిమెట్లలో మావోయిస్టుల పేరుతో లేఖ.. నిందితుల అరెస్ట్




షాపూర్‌నగర్:

జీడిమెట్ల పోలీసు స్టేషన్ పరిధిలో మావోయిస్టుల లేఖ కేసులో నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ నెల 21న మావోయిస్టుల పేరుతో నిందితులు లేఖ రాశారు. వారిని కూన రాఘవేందర్‌గౌడ్ ఇంట్లో అద్దెకు ఉంటున్న రాజు, అతడి స్నేహితుడిగా గుర్తించారు. నిందితుల వద్ద నాటుబాంబులు, 3 సెల్‌ఫోన్లు, 2 బెదిరింపు లేఖలను స్వాధీనం చేసుకున్నారు. నాటుబాంబులను వారు విజయనగరంలో కొనుగోలు చేసినట్లు తెలిసింది. మేడ్చల్ జిల్లాలోని షాపూర్‌నగర్‌లో మావోయిస్టు పేరుతో బెదిరింపు లేఖ కలకలం సృష్టించింది. మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ సోదరుడి కుటుంబాన్ని లేఖలో లక్ష్యంగా చేసుకున్నారు. రూ.50 లక్షలు ఇవ్వకపోతే కూన రవీందర్‌గౌడ్ కుమారుడు కూన రాఘవేందర్ గౌడ్‌ను చంపుతామని అందులో పేర్కొన్నారు. రెండు ఇళ్లను బాంబులతో పేల్చేస్తామని హెచ్చరించారు. గుర్తు తెలియని వ్యక్తి ఇంటి ముందు వస్తువులు ధ్వంసం చేసి అక్కడ లేఖను ఉంచారు. కారుపై ఎరుపు రంగు టవల్‌లో లేఖ పెట్టి వెళ్లిపోయారు. ఘటన ఈ నెల 21న జరిగినట్లు రాఘవేందర్‌గౌడ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సీసీ కెమెరాల్లో ఓ వ్యక్తి మాస్క్ ధరించి వచ్చినట్లు గుర్తించారు. తాజాగా నిందితులను గుర్తించి అరెస్టు చేశారు.

# కెసిఆర్‌తో మరోమారు హరీష్ రావు భేటీ

### కాళేశ్వరంపై లోతుగా చర్చించిన నేతలు



కాళేశ్వరం కమిషన్ నోటీసులు అందిన నేపథ్యంలో ఎర్రవల్లిలోని ఫామ్ హౌస్‌లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు మూడున్నర గంటలగా సమావేశమయ్యారు. ఈ సమావేశంలో కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుపై విచారణ జరుపుతున్న కమిషన్ ఇచ్చిన నివేదిక, అందించిన నోటీసులపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ నెల 5న కమిషన్ ముందు విచారణకు హాజరు కానున్నట్లు ఇప్పటికే నిర్ణయం తీసుకున్న కేసీఆర్, ముందు జాగ్రత్తగా కమిషన్ వద్ద ఉత్పన్నమయ్యే ప్రశ్నలు, వాటికి ఇవ్వాల్సిన సమాధానాలపై హరీష్‌రావుతో సమాలోచనలు జరిపినట్లు- సమాచారం. పేజి 3లో

# లక్ష్మీనరసింహుడి దయతోనే ఇంతగా ఎదిగా

### ఆలయ పునఃప్రతిష్టలో పాల్గొన్న భట్టి



ఖమ్మంజిల్లా ముదిగొండ మండలం యడవల్లి గ్రామంలో శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహస్వామి ఆలయ పున:ప్రతిష్ట మహోత్సవం అభివృద్ధి పనులకు డిప్యూటీ- సీఎం మల్లు భట్టి విక్రమార్క భూమి పూజ నిర్వహించారు. ఆలయ అభివృద్ధి పనులకు రూ. 4 కోట్ల 74 లక్షల 50 వేల రూపాయలను కేటాయించారు. పున:ప్రతిష్ట కార్యక్రమం అనంతరం డిప్యూటీ- సీఎం భట్టి మాట్లాడుతూ.. దశాబ్దాలుగా లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం ఆరాధ్యదైవంగా ఉందన్నారు. పేజి 3లో

# వ్యక్తిగత ఎజెండాతో విమర్శలు తగవు

### బిజెపి నేతలకు కిషన్ రెడ్డి క్లాస్



3లో

## ఏసీబి వలలో ఇబ్రహీంపట్నం ఆర్ఐ




ఇబ్రహీంపట్నం: పట్టాదారు పాసు పుస్తకంలో స్థలాన్ని నమోదు చేసేందుకు లంచం డిమాండ్ చేసిన ఆర్ఐను ఏసీబీ అధికారులు అరెస్ట్ చేశారు. ఈ ఘటన రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో చోటుచేసుకుంది. సర్వే నంబర్ 355లో ఏడు గుంటల భూమిని నమోదు చేసేందుకు ఆర్ఐ కృష్ణ రూ.12లక్షల లంచం డిమాండ్ చేశాడు. దీంతో విసిగిపోయిన బాధితుడు రూ.9లక్షలకు బేరం కుదుర్చుకుని ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. దీంతో లంచం సొమ్ము తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు వలపన్ని ఆర్ఐను పట్టుకున్నారు.

# జూన్ 2న రాజీవ్ యువవికాస కార్యక్రమం



3లో

# విద్యార్థుల జీవితాలతో ఆడుకున్న బిఆర్ఎస్

మొదటిపేజీ తరువాయి

బుధవారం హైదరాబాద్‌లోని బాబూ జగ్జీవన్‌రామ్ భవన్‌లో ఎస్సీ గురుకులాల్లో టెన్త్, ఇంటర్ చదివి.. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదగా బహుమతుల ప్రదానం చేశారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. గత పదేళ్లలో ఉద్యోగాల భర్తీకి ఎందుకు నోటిఫికేషన్లు ఇవ్వలేదంటూ బీఆర్ఎస్ నేతలను ఆయన నిలదీశారు. పీజీలు చేసిన విద్యార్థులు ఎంతో విలువైన కాలాన్ని కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. చదువుకున్న పిల్లలకు తాము ఉద్యోగాలు ఇస్తున్నామని తెలిపారు. ఒక్క ఏడాదిలోనే 59 వేలకుపైగా ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని గుర్తు చేశారు. గత 15 ఏళ్లుగా గ్రూప్-1 పరీక్షలు నిర్వహించలేదన్నారు. తమ హయాంలో 563 గ్రూప్-1 పోస్టులు భర్తీ చేస్తున్నామని వివరించారు. గ్రూప్-1లో 89శాతం పోస్టులు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు దక్కాయని సీఎం రేవంత్ రెడ్డి సోదాహరణగా వివరించారు. ఈ రోజు అంటే బుధవారం తెలంగాణ వైతాళికుడు సురవరం ప్రతాపరెడ్డి జయంతి అని గుర్తు చేశారు. వారి స్ఫూర్తిని కొనసాగించేం దుకు తెలుగు యూనివర్సిటీకి వారి పేరు పెట్టుకున్నామన్నారు. కోటిలోని మహిళా యూనివర్సిటీకి వీరనారి చాకలి ఐలమ్మ పేరు పెట్టుకున్నామని తెలిపారు. ప్రజల కోసం పాటుపడిన వారే చరిత్రలో నిలిచిపోతారని ఆయన స్పష్టం చేశారు. జవహర్ లాల్ నెహ్రూ, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను కాంగ్రెస్ పార్టీ కొనసాగిస్తోందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. కులం వల్ల ఎవరికీ గుర్తింపు రాలేదు... మంచి చదువుతోనే అందరికీ గుర్తింపు వచ్చిందని చెప్పారు. ఆత్మనూన్యత భావాన్ని వీడాలంటూ దళితులు, గిరిజనులు, బలహీనవర్గాలకు సీఎం రేవంత్ రెడ్డి పిలుపు నిచ్చారు. వారిలోని ఆత్మనూన్యత భావాన్ని తొలగించేందుకే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు బర్రెలు, గొర్రెలు, చేపలు వంటి స్కీములు తెచ్చారని గుర్తు చేశారు. కానీ మీకు చదువు చెప్పి రాజ్యాధికారంలో భాగస్వాములను చేస్తామని ఎందుకు చెప్పలేదంటూ బీఆర్ఎస్ నేతలను ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి నిలదీశారు.

ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వకుండా పదేళ్లు నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడింది వాస్తవం కాదా? అని ఆ పార్టీ నేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు. కానీ మేం మొదటి ఏడాదిలోనే 59 వేల ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను భర్తీ చేశామని స్పష్టం చేశారు. మొదటి ఏడాదిలోనే ఇన్ని ఉద్యోగాలు భర్తీ చేసిన ఘనత తమ ప్రభుత్వానిదేనని తెలిపారు. అంతేకాదు గ్రూప్ 1 పరీక్షలు నిర్వహించి ఫలితాలు సైతం విడుదల చేశామన్నారు. కానీ నోటికాడి కూడును కింద పడేసినట్లు-.. రాజకీయ కుట్రతో నియామక పత్రాలు ఇవ్వకుండా అడ్డుకున్నారని గత ప్రభుత్వ పెద్దలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లలో గ్రూప్ 1 పరీక్షలు కూడా నిర్వహించని పార్టీలు కోర్టులో కేసులు వేసి అడ్డుకుంటున్నారన్నారు. అందుకే ఇది సామాజిక సమస్యగా మారుతోందని పేర్కొన్నారు.వాళ్లింట్లో ఎన్నికల్లో ఓడిపోతే ఆరు నెలలు తిరగకుండానే ఇంకో ఉద్యోగం ఇచ్చుకున్నారని బీఆర్ఎస్ నేతలపై సీఎం రేవంత్‌రెడ్డి నిప్పులు చెరిగారు. కానీ మీకుమాత్రం ఉద్యోగాలు రాకుండా అడ్డుకుంటున్నారని అన్నారు. అలాంటి వారు మీకు ఎదురైతే ప్రశ్నించండంటూ యువతకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. మొదటి పాతికేళ్ల వయసు వరకు బాగా చదువుకుంటేనే మీరు మీ జీవితంలో రాణిస్తారన్నారు. తప్పుదారి పడితే కన్న తల్లిదండ్రులు తలదించుకునే పరిస్థితి ఉంటుందని విద్యార్థులకు ఆయన కీలక సూచన చేశారు. అలాంటి పరిస్థితులు ఎప్పుడూ తెచ్చుకోవద్దంటూ విద్యార్థులకు హితవు పలికారు. కష్టపడండి.. సెల్ఫ్ కాన్ఫిడెన్స్‌తో రాణించి తల్లిదండ్రులకే కాదు.. రాష్ట్రానికి గర్వకారణంగా నిలవాలని విద్యార్థులకు సూచించారు. వందేళ్ల ఉస్మానియా చరిత్రలో తొలిసారిగా దళితుడిని వైస్ చాన్స్‌లర్‌గా నియమించిన ఘనత ఈ ప్రభుత్వానిదేనని ఆయన స్పష్టం చేశారు. విద్యా కమిషన్ చైర్మన్‌గా ఆకునూరి మురళిని నియమించామని గుర్తు చేశారు. అలాగే అసెంబ్లీ స్పీకర్‌గా గడ్డం ప్రసాద్ కుమార్‌ను ప్రజా ప్రభుత్వంలో ఎంపిక చేసుకున్నామని వివరించారు. వీరందరికీ కేవలం కులం ప్రాతిపదికన గుర్తింపు రాలేదు.. చదువుకున్నారు కాబట్టే వారికి ఈ గుర్తింపు వచ్చిందని విద్యార్థులకు సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. దేశ భవిష్యత్ తరగతి గదుల్లోనే ఉందన్నారు. అన్ని రంగాల్లో మీరు రాణించాలని మనస్ఫూర్తిగా తాను కోరుకుంటు-న్నానని తెలిపారు. సమాజంలో రుగ్మతలు, అసమానతలు తొలగించాలని ఈ సందర్భంగా విద్యార్థులకు సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రకారం రిజర్వేషన్లు అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి అన్నారు.చాలా మంది మహనీయులకు గుర్తింపు తెచ్చింది కులం కాదు.. చదువు మాత్రమే. ఉన్నత శిఖరాలకు ఎదగాలంటే చదువుతోనే సాధ్యమవుతుంది. సమాజంలో రుగ్మతలు, అసమానతలు తొలగించాల్సిన అవసరం ఉంది. యంగ్ ఇండియా నా బ్రాండ్.. నా బ్రాండ్ అంబాసిడర్లు మీరే అని పేర్కొన్నారు. కార్యక్రమంలో డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు విద్యార్థులు ఏర్పాటు చేసిన చిత్రప్రదర్శనను సిఎ ఆసక్తిగా తిలకించారు.

## నందమూరి తారక రామారావు కు ఘన నివాళులు...



**కరపత్రం ప్రతినిధి బోధన్ మే 28..**

బోధన్ నియోజకవర్గం సాలుర మండలంలోని జాడి జమాల్పూర్ గ్రామంలో స్వర్గీయ ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావుకు ఘన నివాళులు అర్పించారు. బుధవారం ఎన్టీఆర్ 102 వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మల్లవరపు సుందర్ రాజు, వైట్ల శ్రీనివాస్ రావు, గోపరి నాని బాబు, గింజుపల్లి సూరిబాబు, కొమ్మినేని వెంకటేశ్వరరావు, మాదినేని దేవదానయ్య, పాల్వాయి గురు బ్రహ్మాచారి, చిగురుపాటి హరిబాబు, షేక్ మజార్ అలీ, బెల్లంకొండ జోజయ్య, బెల్లంకొండ ఆరోగ్య రాజు, నేపాల్ చిన్నయ్య, గోపరి మల్లు గొండ, పూదోట జోజయ్య, వి.రాజు, దర్శి నాగేశ్వరావు, కే గంగాధర్, ముసునూరి హరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## పసుపు బోర్డు కార్యాలయానికి భవనం కేటాయించిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు




– జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి...

**కరపత్రం ప్రతినిధి నిజామాబాద్ టౌన్,మే 28 :**

పసుపు రైతుల ధ్యేయంగా ఎంపీ ధర్మపురి అర్వింద్ ఢిల్లీ కేంద్రంగా తీవ్ర కృషి చేసి జాతీయ పసుపు బోర్డును సాధించారని,నిజామాబాద్ జిల్లా కేంద్రంలో బోర్డు కార్యాలయాన్ని ఏర్పాటు చేయించారని పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి అన్నారు.నగరంలోని బీజేపీ కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు దినేశ్ కులాచారితో కలిసి బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు.పసుపు బోర్డు కార్యాలయం కోసం రూరల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని కేటాయించిన రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు.గత ప్రభుత్వం పసుపు రైతుల సంక్షేమానికి రూపాయి కేటాయించ లేదని విమర్శించారు.పసుపు రైతు సంక్షేమానికి కృషి చేస్తున్న ఎంపీ అర్వింద్ బోర్డు సాధించడాన్ని ఓర్వలేక మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి విమర్శలు చేస్తున్నారని అన్నారు.2019 ఎన్నికల నాటి నుంచి అర్వింద్ పసుపు బోర్డు సాధించే సంకల్పంతో ప్రతిరోజూ శ్రమించారన్నారు.ఎన్నికల సమయంతో తాను వద్దని వారించినా పసుబోర్డు కోసం బాండ్ పేపర్ రాసించిన అర్వింద్ చివరకు బోర్డును సాధించి నిజామాబాద్ లో ఏర్పాటు చేయించారన్నారు.గతంలో ఎన్నడూ పసుపుపై చర్చ జరగలేదని, అర్వింద్ చిత్తశుద్ధి కారణంగానే పసుపు ధర,బోర్డుపై చర్చ ప్రారంభమైందన్నారు.బోర్డు కోసం మహారాష్ట్ర,తమిళనాడు పోటీపడినప్పటికీ అర్వింద్ రెండు నెలలు ఢిల్లీలోనే ఉండి తెలంగాణకు తీసుకువచ్చారని కొనియాడారు.అలాగే పసుపు ధర తగ్గకుండా ఉండాలనే ఉద్దేశంతో విదేశాల నుంచి అర్వింద్ కేంద్ర మంత్రి అమిత్ షాతో మాట్లాడి పసుపు దిగుమతి కాకుండా చర్యలు తీసుకున్నారని అన్నారు.విలేకరుల సమావేశంలో బీజేపీ మాజీ ఫ్లోర్ లీడర్ స్రవంతి,మాజీ కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## టీయూసీఐ జిల్లా మహాసభను జయప్రదం చేయండి

సాయికృష్ణ కట్కం, కరపత్రం ప్రతినిధి




టీయూసీఐ జిల్లా మహాసభను జయప్రదం చేయాలని టీయూసీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సుధాకర్ పిలుపునిచ్చారు.ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టీయూసిఐ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కోటగల్లీలోని శ్రామిక భవన్ లో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా టీయూసీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సుధాకర్ మాట్లాడుతూ జూన్ 1న జిల్లా కేంద్రంలోని కోటగల్లి ఎన్.ఆర్ భవన్ లో ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా జిల్లా మహాసభ నిర్వహిస్తున్నామన్నారు.ఈ మహాసభకు ముఖ్య వక్తులుగా టియుసిఐ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు హాజరవుతారన్నారు.జిల్లాలోని మున్సిపల్,గ్రామపంచాయతీ,కేజీబీవీ,మోడల్ స్కూల్,భవన నిర్మాణ,మిషన్ భగీరథ,హమాలీ,మోటారు రంగ కార్మికులు,బీడీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం,వేతనాల పెంపు కోసం,వారి ఉద్యోగ ఆరోగ్య భద్రత కోసం యూనియన్ ఆధ్వర్యంలో రాజీలేని పోరాటం చేశామన్నారు.ఈ నేపథ్యంలో గత పోరాటాలను సమీక్షించుకుని,భవిష్యత్తును కార్యాచరణను రూపొందించుకోవడం కోసం,కొత్త జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకోవడం కోసం జూన్ 1వ తేదీన జిల్లా మహాసభ నిర్వహిస్తున్నామన్నారు.జిల్లాలోని కార్మికులు,ప్రజలు ప్రజాస్వామ్యవాదులు ఈ మహాసభలను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో టీయూసీఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎం.వెంకన్న,డి.రాజేశ్వర్,జిల్లా సహాయ కార్యదర్శి బి.మల్లేష్,జిల్లా నాయకులు కిరణ్,సాయన్న,గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 2న రాజీవ్ యువవికాస కార్యక్రమం

మొదటిపేజీ తరువాయి

**లబ్ధిదారులకు మంజూరు లేఖలు అందించాలి**

**జాబితా మేరకు కలెక్టర్లు చర్యలు తీసుకోవాలి**

**వీడియో కాన్ఫరెన్స్ ద్వారా డిప్యూటి సిఎం భట్టి ఆదేశం**

రాష్ట్ర అవతరణ దినోత్సవం జూన్ 2వ తేదీన అన్ని జిల్లాలలో రాజీవ్ యువ వికాసం పథకం లబ్ధిదారులకు సాంక్షన్ లెటర్ల పంపిణీ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఆయా జిల్లా ఇన్చార్జి మంత్రులకు లబ్ధిదారుల జాబితాను సమర్పించి వారి అనుమతితో జిల్లా కలెక్టర్లు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన అన్నారు. బుధవారం భట్టి విక్రమార్క, రాష్ట్ర బి.సి.సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామ కృష్ణా రావులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాజీవ్ యువ వికాసం పథకం అమలు ప్రగతిని అన్ని జిల్లా కలెక్టర్లతో సమీక్షించారు. రాష్ట్రంలో నిరుద్యోగ యువత ఆశలను ముందుకు తీసుకు వెళ్లే క్రమంలో గౌరవ ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా భావించి రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా 5 లక్షల మంది యువతకు 6 వేల 250 కోట్లతో స్వయం ఉపాధి కల్పించ నున్నారని భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు మాట్లాడుతూ, లబ్ధిదారులకు నిజమైన లబ్ధి చేకూరే విధంగా యూనిట్ల ఎంపిక ఉండాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు. తద్వారా ఎంచుకున్న యూనిట్ల ద్వారా యువతి యువకులకు ఆదాయ వనరుగా, లబ్ధిదారుని కుటుంబం ఆర్థికంగా బలపడే విధంగా రాజీవ్ యువ వికాసం పథకం తొడ్పడాలని సి.ఎస్ అధికారులకు సూచించారు. దశల వారిగా జరిగే లబ్ధిదారుల ఎంపిక పక్రియలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. లబ్ధిదారులకు శిక్షణ, క్షేత్ర స్థాయిలో యూనిట్ల గ్రౌండింగ్ వరకు అధికారుల నిరంతర పర్యవేక్షణ ఉండాలని, బ్యాంకర్లతో సమన్వయం చేసుకొని ఈ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి తో పాటు- రాష్ట్ర జి.డి.పి. లో వారిని భాగస్వామ్యం చేసే విధంగా యూనిట్ల ఎంపిక జరగాలని సి.ఎస్ సూచించారు. అదేవిధంగా వాతావరణ శాఖ విడుదల చేసిన హెచ్చరికల నేపథ్యంలో సంబంధిత జిల్లాలలో కురుస్తున్న వర్షాల పట్ల జిల్లా కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని ముందు జాగ్రత్తలపై దృష్టి సారించాలని సి.ఎస్ అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఎస్సీ డెవలప్మెంట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీధర్, బీసీ సంక్షేమ శాఖ సెక్రెటరీ ఇ.శ్రీధర్, బీసీ సంక్షేమ కమిషనర్ బాల మాయాదేవి, మైనార్టీ సంక్షేమ శాఖ కమిషనర్ యాస్మిన్ భాషా తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిగత ఎజెండాతో విమర్శలు తగవు

మొదటిపేజీ తరువాయి

తెలంగాణ బీజేపీ నేతలకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వార్నింగ్ ఇచ్చారు. నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన ముఖ్యనేతలతో సమావేశమై నేతలకు క్లాస్ ఇచ్చారు. కొందరు నేతలు వ్యక్తిగత ఎజెండాలో పని చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరికి వారు ఇష్టం వచ్చినట్లు- ప్రెస్ మీట్లు- పెట్టి వ్యక్తిగత దూషనలకు దిగితే చర్యలు తప్పవని హెచ్చరించారు. పార్టీ కార్యాలయాన్ని వ్యక్తి గత అవసరాలకు వాడుకుంటే ఊరుకునేది లేదని నేతలకు గట్టిగా చెప్పారు. పార్టీ ఆఫీసులో పార్టీ లైన్ ప్రకారమే మాట్లాడాలని సూచించారు.

## లక్ష్మీనరసింహుడి దయతోనే ఇంతగా ఎదిగా

మొదటిపేజీ తరువాయి

ప్రతి ఎన్నికల సమయంలో ప్రచారం ఇక్కడ నుంచే మొదలు పెడతా అని, స్వామి వారి ఆశీస్సులతోనే తాను ఈస్థాయిలో ఉన్నానని చెప్పారు. దశాబ్దాలుగా లక్ష్మీనరసింహ స్వామి దేవాలయం ఆరాధ్యదైవంగా ఉంది. ప్రతి ఎన్నికల సమయంలో ప్రచారం ఇక్కడ నుంచే మొదలు పెడతా. రూ. 4 కోట్ల 74 లక్షల రూపాయలు దేవాలయ అభివృద్ధి కి కేటాయించాము. మీరందరూ గెలిపిస్తేనే నేను ఉప ముఖ్యమంత్రిని అయ్యాను. రాష్ట్ర ప్రజలందరూ చల్లగా ఉండాలని ప్రజా ప్రభుత్వం మంచి పాలన అందిస్తుంది. సమాజంలో ఉన్న అన్ని వర్గాల ప్రజల కోసం ప్రణాళికలు సిద్ధం చేసుకుంటూ పోతుంది. రాష్ట్రంలో ఉన్న మహిళలకు వడ్డీ లేని రుణం కింద 20 వేల కోట్ల రూపాయలు ఇస్తుంది. 22 వేల కోట్ల రూపాయలు రెండు లక్షల లోపు రైతులకు రుణమాఫీ చేశాం. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద భూమి లేని వారికి రూ.12 వేలు ఇస్తున్నాం' అని డిప్యూటీ- సీఎం మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. ప్రతి ఎన్నికల కార్యక్రమం ఇక్కడి నుంచే మొదలు పెట్టా. శ్రీయోగనంద లక్ష్మీ నరసింహ స్వామి ఆశీస్సులతో నేను ఈస్థాలో ఉన్నా. లక్ష్మీ నరసింహ స్వామి ఆశీస్సులు ఈ ప్రాంత ప్రజలకు ఉండాలి. ప్రజా సంక్షేమం కోసం ఇందిరమ్మ ప్రభుత్వం పని చేస్తుంది. పేద ప్రజలకు గ్యాస్, ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్ లాంటి పథకాలు ఈ ప్రభుత్వం అందజేస్తుంది. రైతు భరోసా, రుణమాఫీ, ఆత్మీయ భరోసా పథకాలను ప్రభుత్వం అందజేస్తుంది. పేద ప్రజలకు ఇందిరా గిరి ఆవాస్ యోజన పథకం కూడా ఉంది' అని డిప్యూటీ-సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు.

## కెసిఆర్‌తో మరోమారు హరీష్ రావు భేటీ

మొదటిపేజీ తరువాయి



విజిలెన్స్ నివేదికలో పేర్కొన్న అంశాలు, ఎక్కడా లోపాలు జరిగాయన్న విషయాలపై పూర్తిగా ఆరా తీసినట్లు-, ఇది కాకుండా, నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఏం సూచించింది? బ్యారేజీ కుంగడపై సాంకేతిక కారణాలు ఏమిటన్న దానిపై పూర్తి వివరాలు తెలుసుకునే ప్రయత్నం చేసినట్లు తెలుస్తోంది. ఇప్పటికే కమిషన్ ఎదుట హాజరైన కొంతమంది రిటైర్డ్ ఇంజనీర్లతో కేసీఆర్ ఫోన్ ద్వారా మాట్లాడినట్లు-, కమిషన్ అడిగిన ప్రశ్నలు ఏమిటి? ఇంజనీర్లు ఇచ్చిన సమాధానాలు ఎలా ఉన్నాయన్న విషయాలపై కూడా ఆయన చర్చించినట్లు సమాచారం. మొత్తంగా సమాధానాలు సిద్ధం చేసుకుని కమిషన్ ముందుకు హాజరయ్యేలా కెసిఆర్ సన్నద్ధం అవుతున్నట్లు తెలుస్తోంది.

# తెలంగాణ రాష్ట్ర ఆవిర్భవ దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించాలి

## - ఆర్జీ-1 జీఎం లలిత్ కుమార్

**కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి**
ఆర్జీ-1 ఏరియాలో నిర్వహించు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా స్థానిక జవహార్ లాల్ నెహ్రూ స్టేడియంలో నిర్వహించాలని ఇందుకు సంబందించిన ఏర్పాట్ల గురించి ఈరోజు జీఎం కార్యలయంలో ఆర్జీ-1 జీఎం లలిత్ కుమార్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భముగా జియం మాట్లాడుతూ ఆర్జీ-1 ఏరియాలో నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ తమవంతు కర్తవ్యాన్ని నిర్వర్తించాలని, అన్ని గనులు, డిపార్ట్ మెంట్ల ఉన్నతాధికారులు వారికి నిర్దేశించిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, ఈ వేడుకలను కన్నుల పండుగగా నిర్వహిస్తున్నట్లు, పలు సాంస్కృతిక కార్యాక్రమాలు, వివిధ రకాల రుచికరమైన స్టాళ్ళను



ఏర్పాటు చేస్తున్నామని, సాయంత్రం 5.30 గంటల నుండి కార్యక్రమం ప్రారంభంకానున్నదని, కావున ఉద్యోగులు, సూపర్ వైజర్లు, యూనియన్ ప్రతినిథులు, అధికారులు, వారి కుటుంబ సభ్యులు మరియు పట్టణ ప్రాంత పురజనులందరూ ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాల్సిందిగా వారు తెలియజేశారు. అదే విధంగా ఉదయం జీఎం కార్యలయంలో పతాక ఆవిష్కరణ, జిఎం కార్యాలయం నుండి తెలంగాణా రన్ అనంతరం జిఎం కార్యాలయం వద్ద ఉన్న తెలంగాణ తల్లికి పూలమాలల ఆవిష్కరణ కార్యక్రమాలు ఉంటాయని, జూన్ 2న అన్ని గనులు, విభాగాల్లో ఉదయం జాతీయ పతాకాన్ని ఎగరవేయాలని, గనులను, కార్యాలయాలను మామిడి తోరణాలతో, కొబ్బరి, అరటి ఆకులతో రంగు రంగుల కాగితాలతో అలంకరించాలన్నారు. ఇందుకు సంబందించిన ఏర్పాట్ల పనుల గురించి అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఎక్కడ కుడా ఏలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల ఏర్పాట్లు పకడ్బందిగా చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యస్.ఓ.టు జిఎం గోపాల్ సింగ్, డిజియం పర్సనల్ కిరణ్ బాబు, ఏజీఎం ఐ.ఈ.డి ఆంజనేయులు, ఏజీఎం ఎక్స్ ప్లోరేషన్ శివనారాయణ, ఏజెంట్లు చిలక శ్రీనివాస్, రమేష్, ఎన్విరాన్ మెంట్ ఆంజనేయ ప్రసాద్, డిజీఎం వర్క్ షాప్ జితేందర్ సింగ్, డిజియం సివిల్ వరప్రసాద్, ధన లక్ష్మి బాయి, డిజియం ఫారెస్ట్ కర్ణ, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, ఐ.టి మేనేజర్ రాజేష్, మేనేజర్లు డినిల్ కుమార్, రమేష్ కుమార్, సీనియర్ పిఒ శ్రావణ్ కుమార్, హనుమంత రావు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో మహిళా మృతి

## అ కుటుంబాన్ని పరామర్శించిన ప్రముఖులు



**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట మే 28**
జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని మోత్కుల గూడెం గ్రామానికి చెందిన యే బూషి సుజాత( 44) బుధవారం ఉదయము గుండెపోటుతో మరణించారు. ఆమె మృతి పట్ల గ్రామస్తులు, బంధువుల రోదనలు మిన్నంటాయి. మృతురాలికి భర్త రాజయ్య,




ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. అంతిమయాత్రలో సింగిల్ విండో అధ్యక్షుడు పొనగంటి సంపత్, జమ్మికుంట మాజీ సర్పంచ్ పొనగంటి మల్లయ్య, మాజీ కౌన్సిలర్లు పొనగంటి రాము, పొనగంటి సారంగం, బిజెపి నేతలు ఉడుగుల మహేందర్, పోనగంటి రవికుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మొలుగురు సదయ్య తదితరులు ఉన్నారు.

# హుజురాబాద్ మున్సిపల్ కమీషనర్, కు వినతి పత్రం

**కరపత్రం ప్రతినిధి హుజురాబాద్ మే 28**
- గాంధీనగర్ 29వ వార్డులో ఎర్ర రవిందర్ ఇంటి ముందు ప్రభుత్వ స్థమా యస్.సి. కులస్తుల కొరకు కేటాయించి అందులో బావిని కూడ్ వేసిన స్థలము ప్రస్తుతము ఇప్పుడు పిహెచ్.సి. సెంటర్ మంజూరి అయిన కానీ అట్టి స్థలంలో చేపపట్టుచున్న పనులను నిలిపి వేసి మహిళా మండలి కుల సంఘ భవనము నిర్మించుకొనుటకు నిర్ణయించుకున్నావ కావున అట్టి పి.హెచ్.సి. సెంటర్ వేరే చోటికి మార్పు చేయుట గురిం విన్నపం.పై విషయమును పురస్కరించుకొని మేము గాంధీనగర్ 29వ వార్డు మహిళలము. తమ మనవి చేయునది ఏమనగా, మా యొక్క 29వ వార్డులో ఉన్న ప్రభుత్వ భూమిలో మహిళా మండ కుల సంఘ భవనము నిర్మించుటకు గతంలో అధికారులకు విన్నవించినాము. మేము ఆ స్థలంలో ఆ యస్.సి.





కమ్యూనిటి కొరకు కేటాయించగా అందు బావి ఉండగా అట్టి దానిని ప్రస్తుతం కూడి వే మహిళా మండలి కుల సంఘం భవనము నిర్మించుటకు కేటాయించనైనది.కావున అట్టి భూమిలో పి. హెచ్.సి. సెంటర్ మంజూరి అయినదని మాకు తెలిసినది. కావున వ యందు దయతలచి యస్.సి. కమ్యూనిటి కొరకు కేటాయించగా అందు బావి ఉండగా అట్టి దాని ప్రస్తుతం కూడి వేసి అట్టి పి.హెచ్.సి. సెంటర్ను వేరే చొట్టికి మార్చి ఆ స్థలమునులో చెపట్టు చు పనులను నిలిపి వేసి మహిళా మండలి మరియు కుల సంఘ భవనము నిర్మించుకొనుటకు తమర మాకు సహకరించగలరని కోరుచున్నాము.

# గర్భిణీ స్త్రీ కి పౌష్టిక ఆహారం పంపిణీ



**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని మే 28:**
గోదావరిఖని బాపూజీ నగర్ లోని గర్భిణి మహిళలకు వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ లయన్ డాక్టర్ సురభి శ్రీధర్ జన్మదినం సందర్భంగా మంగళవారం సాయంత్రం పౌష్టిక ఆహారం సంబంధించిన వస్తువులను అమ్మ పరివార్ స్వచ్ఛ సేవ సంస్థ ఆధ్వర్యంలో డా. సురభి శ్రీధర్ అందించారు. అనంతరం సురభి శ్రీధర్ మాట్లాడారు. గర్భిణీ తో ఉన్న మహిళలు పౌష్టిక ఆహారం తీసుకోవడం వల్ల పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. గర్భిణీ తో ఉన్న ప్రతి మహిళ జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అమ్మ పరివర్ స్వచ్ఛంద సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని అన్నారు. నిస్సహాయ పిల్లలకు ఆశ్రయం ఇవ్వడం కాకుండా ప్రతిరోజు నిస్సహాయులకు, నిర్భాగ్యులకు అన్న దాన కార్యక్రమం చేపడుతున్న సంస్థ బాధ్యులందరికీ వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ పక్షాన ధన్యవాదములు తెలుపుతున్నామని సురభి శ్రీధర్ తెలిపారు. తమ సంస్థ ఆధ్వర్యంలో అమ్మ పరివార్ సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నారి సహస్ర అమ్మ పరివార్ సంస్థ నిర్వాహకులు మంద నాగరాజు, కరణ్, అంగన్వాడి టీచర్ రమా తదితరులు పాల్గొన్నారు.

# దళితుడైన బత్తుల మహేందర్ ను చితకబాదిన ఎస్సై భార్గవ్ పై రాష్ట్ర, జాతీయ ఎస్సీ కమిషన్ కు సాక్ష్యాలతో ఫిర్యాదు

**కరపత్రం ప్రతినిధి హుజురాబాద్ మే 28**

**- వెంటనే స్పందించిన జాతీయ ఎస్సీ కమిషన్**
**- తెలంగాణ అడిషనల్ డీజీపీ లా & ఆర్డర్, కరీంనగర్ సీపీ కి నోటిస్**
**- ఎస్సై భార్గవ్ పై కేసు నమోదు చేస్తూ బాధితుడు మహేందర్ కు న్యాయం చేయాలి**
**- హుజురాబాద్ రూరల్ సీఐ ఇంటెలిజెన్స్ పోలీస్ లు ఎస్సై భార్గవ్ ను కాపాడే ప్రయత్నం చేస్తున్నారు - తిప్పారపు సంపత్ టిపిసిసి ఎస్సీ డిపార్ట్మెంట్ అట్రాసిటీ రాష్ట్ర ఇంచార్జి**

ఈరోజు హుజురాబాద్ పట్టణ కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది అందులో భాగంగా తిప్పారపు సంపత్ టిపిసిసి ఎస్సి డిపార్ట్మెంట్ అట్రాసిటీ రాష్ట్ర ఇంఛార్జి మాట్లాడుతూ ఒక దళితుడైన పీజీ చదివిన విద్యావంతుడు బత్తుల మహేందర్ పై డ్రంక్ అండ్ డ్రైవ్ పేరుతో సైదాపూర్ ట్రైనింగ్ ఎస్సై భార్గవ్ మాట్లాడుతుంటే ఫోన్ ఎత్తవని ఒక అహంకార



ధోరణితో మహేందర్ ను చితక బాధి రెండు చెవుల కర్ణభేరీలు పగిలిపోయేలా కొట్టాడం జరిగింది గత 15 రోజుల నుండి కొంతమంది పోలీస్ అధికారులు ఎస్ఐ భార్గవ్ ను కాపాడే ప్రయత్నం చేస్తూ సిపి గారికి తప్పుడు సమాచారం తప్పుడు నివేదికలు ఇచ్చారు ఇప్పటికే రాష్ట్ర మన హక్కుల కమిషన్, రాష్ట్ర జాతీయ ఎస్సీ కమిషన్ కు ఫిర్యాదు చేయడం జరిగింది దళితుడైన మహేందర్ దెబ్బలు చూసి జాతీయ ఎస్సీ కమిషన్ వెంటనే స్పందించి తెలంగాణ అడిషనల్ డిజిపి లా - ఆర్డర్ , కరీంనగర్ సీపీ గారికి వెంటనే నోటీస్ ఇవ్వడం జరిగింది ఎస్సై భార్గవ్ పై ఏం చర్యలు తీసుకున్నారు నివేదిక ఇవ్వాలని కోరడం జరిగింది దళితుడైన బత్తుల మహేందర్ పై దాడిని మా దళిత సమాజం పై దాడిగా భావిస్తున్నామని స్వాతంత్రం వచ్చి ఏండ్లు గడిచిన కూడా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలపై దాడులు జరుగుతూనే ఉన్నాయి ప్రజలను రక్షించవలసిన పోలీసులే అహంకార ధోరణితో దాడి చేస్తే ఎలా అని ప్రశ్నిస్తున్నాము సైదాపూర్ ఎస్సై భార్గవ్ చేసిన పని పోలీస్ డిపార్ట్మెంట్ కే మచ్చ తెస్తుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం ఇలాంటి వ్యక్తులపై చర్య తీసుకోకుంటే ప్రజలకు పోలీసులపై నమ్మకం పోతుందని ప్రజలు పోలీసులపై విశ్వాసం ఉండాలంటే నిజ నిజాలు తెలవాలని ఎస్సై భార్గవ్ పై కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నాము ఈ విలేకరుల సమావేశంలో టిపిసిసి లీగల్ సెల్ రాష్ట్ర జాయింట్ కన్వీనర్ జీడి రవితేజ న్యాయవాది, హుజురాబాద్ యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు చెల్లూరి రాహుల్ తదితరులు పాల్గొన్నారు

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ప్రణవ్..

**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట మే 28**



మాటలు చెప్పడం కాదు చేతల్లో కూడా ముందు వరుసలో ఉంటారని మరోసారి రుజువు చేశారు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్.జమ్మికుంట మండల పరిధిలోని జగ్గయ్యపల్లి గ్రామంలోని శ్రీ భక్తఆంజనేయ స్వామి దేవాలయానికి వచ్చినప్పుడు బోర్ మోటార్ పాడైందని సభ్యులు వివరించగా ఇచ్చిన మాట ప్రకారం జగ్గయ్యపల్లి గ్రామంలోని శ్రీ భక్తఆంజనేయ స్వామి దేవాలయానికి బోర్ మోటార్ ఇప్పించారు ప్రణవ్.దీని పట్ల హర్షం వ్యక్తం చేశారు ఆలయ కమిటీ సభ్యులు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాయినేని రాజేశ్వర్ రావు,గ్రామ శాఖ అధ్యక్షుడు బాపురావ్,ఆలయ కమిటీ చైర్మన్ దుగ్గినాల రవీందర్,గౌరవ అధ్యక్షుడు ప్రభాకర్ రావు,వైస్ చైర్మన్ తూముల తిరుపతి రావు,కోశాధికారి రాజు,సభ్యులు పొనగంటి రాజేశ్వర్ రావు,ఆవిరినేని రవీందర్ రావు,నాయినేని రాజేశ్వర్ రావు,కంకట రాజశేఖర్,ముక్కిడి మహేందర్,గుజ్జ కిరణ్ రావు, వెంగల్ రావు,రాజేశ్వర్ రావు,లింగంపల్లి రాజు,గాజ రంజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణలో ఎన్జీవోల పాత్ర కీలకం

## - అంతర్జాతీయ సదస్సులో పర్యావరణవేత్త పిట్టల రవిబాబు

**కరపత్రం ప్రతినిధి-బికనేర్:**
పర్యావరణ, వన్యప్రాణుల సంరక్షణలో ఎన్జీవోల పాత్ర అత్యంత కీలకమని పర్యావరణవేత్త పిట్టల రవిబాబు అభిప్రాయపడ్డారు. ఈ నెల 25 నుంచి 27 వరకు రాజస్థాన్‌లోని బికనీర్ మహరాజ గంగా సింగ్ వర్సిటీలో 'స్థిరమైన అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణలో ఎదురవుతున్న సవాళ్లు' అనే అంశంపై అంతర్జాతీయ సదస్సు నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్‌కు తెలంగాణ నుంచి ఓరుగల్లు వైల్డ్‌లైఫ్ సొసైటీ ఎన్జీవో(%ూఔూ-చీ+ూ%) సంయుక్త కార్యదర్శిగా పర్యావరణవేత్త పిట్టల రవిబాబు హాజరయ్యారు. నేషనల్ పానెల్ ఆఫ్ స్పీకర్స్‌లో ఒకరిగా ఆయన ప్రసంగించారు. 'పర్యావరణ విద్య, అవగాహన, పర్యావరణ పరిరక్షణ, వన్యప్రాణుల సంరక్షణలో ఎన్జీవోల పాత్ర' అనే అంశంపై రవిబాబు పేపర్ సబ్మిట్ చేశారు.




పరిమితమైన వనరులను వినియోగించుకుని, అపరిమితమైన ఆర్థిక వృద్ధిని సాధించే దిశగా ఆలోచన చేయాలన్నారు.
అంతర్జాతీయ సదస్సులో పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన కీలకమైన విషయాలపై ప్రసంగించడం తనకు సంతోషాన్ని కలిగించిందని పిట్టల వెల్లడించారు. ఇందుకు అన్నివిధాలా సహకరించిన ఔల్స్ ఎన్జీవో వ్యవస్థపాక అధ్యక్షుడు ఇందారం నాగేశ్వర్‌రావుకు, వ్యవస్థపాక కార్యదర్శి చెల్పూరి శ్యామ్ సుందర్‌కు, ఈ అంతర్జాతీయ సదస్సుకు ఆహ్వానించిన సదస్సు ఆర్గనైజింగ్ సెక్రెటరీ, పర్యావరణ టాక్సికాలోజిస్ట్, ఆర్.ఆర్.సీ. అల్వార్, రాజస్థాన్ ప్రొ.మమతాశర్మకు, తనకు ఆతిథ్యమిచ్చిన సదస్సు చైర్ పర్సన్, పర్యావరణ శాస్త్ర విభాగ అధిపతి, డీన్ ఫాకల్టీ అఫ్ సైన్స్, మహరాజ గంగా సింగ్ యూనివర్సిటీ, బికనిర్ ప్రొ.అనిల్ కుమార్ ఛ్చాంగానికి ధన్యావాదాలు తెలిపారు. తనతో పాటు సదస్సులో పాల్గొన్న శాస్త్రవేత్తలకు, పరిశోధకులకు, సహకరించిన అందరికీ రవిబాబు థాంక్స్ చెప్పారు. సదస్సు నిర్వాహకులు తమ రాజస్థానీ సంస్కృతిలో తనను సత్కరించినందుకు సంతోషం కలిగిందని చెప్పారు. కాన్ఫరెన్స్ జాతీయ ప్యానలిస్టుగా పరిశోధనా పత్రాలను సమర్పించిన ముఖ్య వక్తలు, ప్రతినిధులను తాను సత్కరించినట్టు పేర్కొన్నారు.

# సాగునీటి రంగాన్ని నిర్లక్ష్యం చేసిన జగన్

**- పోలవరం నిర్మించకుండా రాష్ట్రానికి ద్రోహం**
**- బనకచర్ల నిర్మాణంతో మారనున్న సీమముఖచిత్రం**
**- మహానాడులో నీటిపారుదశాఖ మంత్రి నిమ్మల వ్యాఖ్య**

**కరపత్రం ప్రతినిధి కడప,మే 28**
రాయలసీమకు ఏ ముఖ్యమంత్రి చేయని ద్రోహం.. దగా.. గత ప్రభుత్వంలో జగన్ చేశారని ఏపీ నీటిపారుదలశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆరోపించారు. జగన్ ఐదేళ్ల పాలనలో నీటిపారుదల రంగం ధ్వంసం అయ్యిందన్నారు. పోలవరం నిర్మాణం నిలిచి పోయిందన్నారు.కడపలో జరుగుతున్న మహానాడులో 'సమగ్ర సాగునీటి ప్రణాళికలతో ఉజ్వల ప్రగతి' అనే అంశంపై జరిగిన చర్చలో రామానాయుడు మాట్లాడారు. 2014-19లో తెలుగుదేశం ప్రభుత్వం రాయలసీమలో ఇరిగేషన్‌కు రూ.12వేల కోట్లు- ఖర్చు చేస్తే గత ప్రభుత్వం ఐదేళ్లలో కేవలం రూ.2వేల కోట్లు మాత్రమే వెచ్చించింది. ఏ ప్రాజెక్టుకూ కేటాయించని విధంగా సీఎం చంద్రబాబు.. హంద్రీనీవాకు బడ్జెట్‌లో రూ.3,800 కోట్లు- కేటాయించారు.

# విధి నిర్వహణలో ప్రతిభ కనపరిచిన పోలీస్ అధికారులకు సిబ్బందికి అప్రిసియేషన్ సర్టిఫికెట్ నగదు రివార్డు

సిద్దిపేట మే 28, కరపత్రం ప్రతినిధి

జనవరి, ఫిబ్రవరి, మార్చి నెలలలో విధి నిర్వహణలో ప్రతిభ కనపరిచిన పోలీస్ అధికారులకు సిబ్బందికి ప్రోత్సహకాలు గౌరారం పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న బ్లూ కోల్ట్స్ కానిస్టేబుళ్లు రామకృష్ణ, గౌతమ్, ఇద్దరూ సమయస్ఫూర్తితో వ్యవహరించి ఇద్దరు వ్యక్తులను పట్టుకొని తుపాకీ మరియు రౌండ్స్ రికవరీ కేసులో పోలీస్ కమిషనర్ ప్రత్యేకంగా అభినందించి అప్రిసియేషన్ సర్టిఫికెట్ మరియు నగదు రివార్డు అందజేశారు సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఫంక్షనల్ వర్టికల్ వారీగా విధి నిర్వహణలో ప్రతిభ కనపరిచిన పోలీస్ అధికారులకు సిబ్బందికి రివార్డ్స్ అందజేసిన పోలీస్ కమిషనర్ డాక్టర్ బి అనురాధ, ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ. సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఫంక్షనల్ వర్టికల్ వారీగా విధినిర్వహణలో ప్రతిభ కనపరిచిన పోలీస్ అధికారులు సిబ్బందిని అభినందించారు. మరియు ప్రతిభ కనబరిచే సిబ్బందిని అధికారులను గుర్తించి ప్రతి నెల అధికారులను సిబ్బందిని ప్రోత్సహించే విధంగా రివార్డులు, అవార్డులు, ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతి



ఒక్కరూ ప్రజల కోసం అంకితభావంతో విధులు నిర్వహించి ప్రజలకు ఎల్లవేళలా సేవలు అందించడానికి అందుబాటులో ఉండాలని సూచించారు, మరియు ప్రతి ఒక్కరూ ఫంక్షనల్ వర్టికల్ వారిగా పోటీపడి విధులు నిర్వహించి రివార్డులు, అవార్డులు పొందాలని సూచించారు. కష్టపడి అంకితభావంతో విధులు నిర్వహించే వారికి డిపార్ట్మెంట్లో కచ్చితంగా గుర్తింపు



ఉంటుందని తెలిపారు. రివార్డ్స్ అవార్డ్స్ అందుకోవడానికి అధికారులు పోటీపడి విధులు నిర్వహించాలని సూచించారు. ఏ అధికారి రికమండేషన్ లేకుండా ఆన్లైన్ డాటా నమోదు పరిచిన విధంగా సిసిటిఎన్ఎస్ & టిఎస్ కాప్ ఆధారంగా వారి యొక్క పనితనాన్ని బట్టి పూర్తి పారదర్శకంగా రివార్డ్స్ అవార్డ్స్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.మరియు అహర్నిశలు శ్రమిస్తూ ప్రజలకు పూర్తి రక్షణ పూర్తి భద్రత కల్పించుటకు వినూత్నమైన, సంస్థాగతమైన చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడానికి వర్టికల్ వారిగా విధులు విభజించడం మరియు వారి పనితీరును ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ ప్రజలకు మరింత వేగవంతమైన, నాణ్యమైన సేవలు అందించే ప్రయత్నం చేస్తున్నారు. అంతే కాకుండా వర్తికల్ టీమ్స్ యొక్క పని తీరులో ప్రతిభ కనబర్చిన వారిని గుర్తించి వారిని ప్రోత్సహించుటకు ప్రోత్సాహకాలను అందించడం జరుగుతుందన్నారు. పోలీస్ అధికారులు సిబ్బంది మరింత బాధ్యతాయుతంగా ప్రజలకు సేవలు అందించాలని కమిషనర్ సూచించారు. కెపిఐ రివార్డ్స్ అందుకున్న వారి వివరాలుఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ (03), స్టేషన్ హౌస్ ఆఫీసర్ (03), రిసెప్షన్ (03),బ్లూ కోల్ట్స్(06), సెక్షన్ ఇంచార్జ్ (02), స్టేషన్ రైటర్ (03),సిడిఓ కోర్టు (03),టెక్ టీమ్ (03), ట్రాఫిక్ వర్టికల్ రియలైజేషన్ (04), షీటీమ్స్ (01), అధికారులు సిబ్బంది (08)మొత్తం (31) మంది. పోలీస్ అధికారులకు సిబ్బందికి అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, సిద్దిపేట ఏసిపి రవీందర్ రెడ్డి, గజ్వేల్ ఏసిపి నర్సింలు, హుస్నాబాద్ ఏసిపి సదానందం, మరియు పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# లోతుకుంట చౌరస్తాలో భారీ రావి చెట్టు తొలగింపు

- అల్వాల్ ఐటిఐ లో పునర్ వృద్ధి కి భూమిలో పాతిపెట్టారు
- ప్రమాదాలు నివారణకు చర్యలు
- నార్త్ జోన్ ట్రాఫిక్ పోలీస్ ఏసిపి శంకర్ రాజు
- తిరుమలగిరి సీఐ మధు కృషితో పనులు పూర్తి

అల్వాల్ మే28 కరపత్రం ప్రతినిధి

రాజీవ్ రహదారి పైన లోతుకుంట చౌరస్తా బొల్లారం రాష్ట్రపతి నిర్ణయం టర్నింగ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం కాంపౌండ్ వాల్ లో ఉన్న భారీ రావి చెట్టును నార్త్ జోన్ ట్రాఫిక్ ఏసిపి 1 శంకర్ రాజు మరియు తిరుమలగిరి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మధు నాయకత్వంలో నమస్తే బాగున్నావా బుధవారం ఉదయం నుండి ట్రాఫిక్ ను నియంత్రిస్తూ కంటోన్మెంట్ అధికారులు, విద్యుత్ శాఖ, హార్టికల్చర్ విభాగం అధికారులు సిబ్బంది సహాయంతో ట్రాఫిక్ ని నియంత్రిస్తూ భారీ రావి చెట్టును లోతుగా వేర్ల నుండి దానిని తిరిగి పునర్జీవనం కోసం అల్వాల్ లోనే ప్రభుత్వ ఐటిఐ కళాశాల ఆవరణలో పునర్ వృద్ధి కి లోతైన గుంత తీసి భూమిలో పాతిపెట్టారు . తిరుమలగిరి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని , హకీంపేట్ వై-జంక్షన్ నుండి తిరుమలగిరి ఆర్టిఏ కార్యాలయం దాకా ఉన్న రాజీవ్ రహదారి వెంబడి కీలక భాగంగా ఉంటుంది., ఇది సికింద్రాబాద్ను కరీంనగర్-రామగుండం కలుపుతూ, ముఖ్యంగా సిద్దిపేట, కరీంనగర్ వైపు అధిక ట్రాఫిక్ ఉంటుంది ప్రతిరోజు ఇక్కడ అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి .లోతుకుంట జంక్షన్ వద్ద ఉన్న ఒక పెద్ద



చెట్టు తీవ్ర ట్రాఫిక్ సమస్యలకు కారణమవుతూ, దాని కొమ్మలు ప్రయాణికులకూ ప్రమాదంగా మారుతున్నాయి. ఈ చెట్టు వల్ల ప్రమాదాలు సంభవించిన ఘటనలు చోటుచేసుకున్నాయి. పెద్ద వాహనాలకు అడ్డంగా ఉండే కొమ్మలు ట్రాఫిక్కు ఆటంకంగా మారి, ప్రయాణికులకు తీవ్ర అసౌకర్యం కలిగించాయి. సంవత్సర కాలంలో లోతుకుంట నుండి బొల్లారం రాష్ట్రపతి నిలయం వైపు వెళ్తున్న వాహనాల వద్ద ప్రమాదాలు జరుగుతున్నాయి అందువల్ల, సంబంధిత అధికారుల అనుమతి పొందిన తరువాత లోతుకుంట జంక్షన్ వద్ద ఉన్న రావి చెట్టును విజయవంతంగా అల్వాల్లోని ఐటీఐ కాలేజీ ప్రాంగణానికి తరలించబడింది. ఈ చెట్టు ఎదుగుదల పునర్వృద్ధి ను పర్యవేక్షిస్తూ, చర్యలు తీసుకోబడతాయి.ఈ రావి చెట్టు తరలింపుతో ట్రాఫిక్ గట్టి ఉపశమనం పొందింది. ఇప్పుడు ఆర్.పి. నిలయం రోడ్డుపై నుంచి వచ్చిన వాహనదారులు అడ్డంకులు లేకుండా అల్వాల్ వైపు యూ టర్న్ తీసుకోగలుగుతున్నారు. అలాగే, అల్వాల్ నుండి ఆర్.పి.






నిలయం వైపు వచ్చే వాహనాలు సులభంగా ఫ్రీ లెఫ్ట్ తీసుకోగలుగుతున్నాయి.అదేవిధంగా, అంబేద్కర్ విగ్రహం కమిటీ సభ్యులతో చర్చించిన తర్వాత, ట్రాఫిక్ నిరవధికంగా పనులు చేపట్టారు. భారీ క్రేన్లు జెసిబి లు సహాయంతో విజయవంతంగా పనులు పూర్తి చేశారు . పనులు జరుగుతున్నంత సమయం పాటు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా నియంత్రించారు .

# గజ్వేల్ లో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు.

- చిరస్మరణీయుడు నందమూరి తారక రామారావు -



గజ్వేల్ మే 28,కరపత్రం ప్రతినిధి

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి,విశ్వ విఖ్యాత నట సార్వభౌమ నందమూరి తారక రామారావు 10 2 వ జయంతి సందర్భంగా బుదవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో ఎన్టీఆర్ అభిమానుల ఆధ్వర్యం లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ గజ్వేల్ మండల అధ్యక్షుడు నల్ల రాము,ఎస్ టి ఆర్ అభిమాన సంఘం నాయకులు వేముల వెంకటేశ్వర రావు, పరుచూరు రాజు మాట్లాడుతూ సామాజిక విప్లవానికి నాంది వేసిన మహా నేత ఎన్టీఆర్ అని,రెండు రూపాయలకు కిలో బియ్యం,చేనేత వస్త్రాల పంపిణీ వంటి కార్యక్రమాల ద్వారా ఎంతో మంది పేదల కుటుంబాల్లో వెలుగులు నింపిన వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారుఈ కార్యక్రమంలో నాయకులు ఎంఆర్ఎఫ్ శ్రీనివాస్, పరుచూరి చింత కుమార్? ఆర్కే శ్రీనివాస్, వెంకట్ రావు,ప్రసాద్, నాయిని తిరుపతి, జె విఠల్, సుమో శ్రీనివాస్, రిమ్మనగూడ శ్రీనివాస్, మోచే ప్రభాకర్,శ్రీధర్, భాగయ్య, ఎర్రవాడ వెంకటి, జనార్దన్ రెడ్డి,ఎన్టీఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# యువత జీవితాల్లో వెలుగులు నిండాలి

- రాష్ట్ర జిడిపి పెరగాలి
- పర్యవేక్షణకు మండల స్థాయిలో ప్రత్యేక అధికారులను నియమించండి

కరుణాకర్ మల్లిగారి,కరపత్రం ప్రతినిధి

జూన్ 2 న సాయంత్రం నాలుగు గంటలకు రాష్ట్రవ్యాప్తంగా సాంక్షన్ లెటర్ ల పంపిణీ రాజీవ్ యువ వికాసం అమలుపై కలెక్టర్ల వీడియో కాన్ఫరెన్స్ లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు రాష్ట్రంలోని లక్షలాదిమంది యువత శక్తి సామర్థ్యాలపై అపార విశ్వాసంతో ప్రభుత్వం వేల కోట్ల పెట్టుబడి సాయం చేస్తుంది, ఈ సహాయంతో యువత జీవితాల్లో వెలుగులు నిండాలి అదే సందర్భంలో రాష్ట్ర జిడిపి సైతం పెరిగేందుకు అవకాశం ఉంటుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం సాయంత్రం మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి రాజీవ్ యువ వికాసం అమలు ప్రగతిపై జిల్లా కలెక్టర్లతో వీడియో



కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం కలెక్టర్లకు పలు కీలక సూచనలు చేశారు. గత పది సంవత్సరాల కాలంలో కార్పొరేషన్ల ద్వారా మొక్కుబడిగా కార్యక్రమాలు నిర్వహించారు. కానీ ప్రజా ప్రభుత్వం మనసుపెట్టి రూపొందించిన రాజీవ్ యువ వికాసం గతానికి చాలా భిన్నంగా ఉంటుందని డిప్యూటీ సీఎం అన్నారు. మొత్తం ఎనిమిది వేల కోట్ల పెట్టుబడితో ఐదు లక్షల మంది యువతకు ఉపాధి కల్పిస్తున్నాము. ఈ పథకం ద్వారా రాష్ట్రంలో పెద్ద ఎత్తున మానవ వనరుల వినియోగం జరుగుతుంది, వ్యాపార కార్యకలాపాలు విస్తృతంగా జరుగుతాయి తద్వారా రాష్ట్ర జిడిపి పెద్ద ఎత్తున పెరిగే అవకాశం ఉంది కాబట్టి యావత్ యంత్రాంగం ఈ పథకాన్ని విజయవంతం చేసేందుకు కృషి చేయాలని డిప్యూటీ సీఎం అధికారులను కోరారు. ఆర్థిక సహాయం అందించాం, పని పూర్తయింది అని కాకుండా లబ్ధి పొందిన యువత లాభాలు ఆర్జిస్తున్నారా ?లేదా? ఎవరికైనా ఎక్కడైనా చిన్నచిన్న ఇబ్బందులతో వ్యాపారం నిర్వహించలేకపోతే అధికారులు జోక్యం చేసుకొని వారి వ్యాపారాలను పునరుద్ధరించాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. IKP ల్లో సపోర్టు సిస్టం చక్కగా కొనసాగుతుంది అదే తరహాలో రాజీవ్ యువ వికాసం ద్వారా లబ్ధి పొందిన వారిని నిరంతరం పర్యవేక్షించేందుకు, అవసరమైన సహాయం చేసేందుకు మండల స్థాయిలో ఒక ప్రత్యేక అధికారిని నియమించాలని డిప్యూ

# ప్రభుత్వ ఆసుపత్రి లో జిల్లా కలెక్టర్ సతీమణి కాన్పు



కొత్తగూడెం 28-5-2025 కరపత్రం ప్రతినిధి




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రి లో పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జీతేష్ వి పాటిల్ సతీమణి శ్రద్ధ జీతేష్ వి పాటిల్.తల్లీ, బిడ్డ ఆరోగ్యంగా ఉన్నారు. తొలి కాన్పులో కూడా మగ బిడ్డ..చాలకాలం గా పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రి లోనే పరీక్షలు చేయించుకుంటున్న కలెక్టర్ సతీమణి. పర్యవేక్షించిన డి సి హెచ్ ఎస్ డాక్టర్. రవిబాబు. ప్రభుత్వ వైద్యం పై నమ్మకం పెంచిన కలెక్టర్ చర్య.కార్పొరేట్, ఇతర పెద్ద హాస్పిటల్స్ ను వదిలి కేవలం సి హెచ్ సి లో కాన్పు చేయించుకోవడం తో ప్రభుత్వ వైద్యం లో కింద స్థాయి వరకు ఎలా బలోపేతం అయ్యాయో ఈ సంఘటన రుజువు చేస్తుంది.

# జూన్ 8 వ తేదీన నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో చేప ప్రసాదం పంపిణీ..

- చేప ప్రసాదం పంపిణీ కోసం ఫిషరీస్ డిపార్ట్మెంట్ నుండి 1.5 లక్షల చేపల ఏర్పాటు

- Bb. Bblllo చేప ప్రసాదం కోసం వచ్చే భక్తులకు గత సంవత్సరం కంటే అదనంగా మరిన్ని ఏర్పాట్లు చేయాలి నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో మెడికల్ క్యాంప్ లు ఏర్పాటు చేయాలి , అగ్నిమాపక బృందాలు అప్రమత్తంగా ఉండాలి పోలీస్, రెవెన్యూ, ఆర్ అండ్ బి జీహెచ్ఎంసీ,విద్యుత్ తదితర డిపార్ట్మెంట్లు



సమన్వయం చేసుకొని పని చేయాలి చేప ప్రసాదం పంపిణీ సమీక్షా సమావేశంలో హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్

కరుణాకర్ మల్లిగారి,కరపత్రం ప్రతినిధి

జూన్ 8 వ తేదీన నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో చేప ప్రసాదం పంపిణీ కార్యక్రమంలో చేయాల్సిన ఏర్పాట్ల పై సచివాలయంలో హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్, జీహెచ్ ఎంసీ కమిషనర్, హైదరాబాద్ కలెక్టర్ వివిధ విభాగాల అధికారులు సమీక్షా సమావేశం లో పాల్గొన్నారు. హైదరాబాద్ లో 185 సంవత్సరాలుగా ఉబ్బస వ్యాధిగ్రస్తులకు బత్తిని సోదరులు పంపిణీ చేస్తున్న చేప ప్రసాదం పై ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తుంది. లక్షలాది మంది పాల్గొనే చేప ప్రసాదం పంపిణీ కార్యక్రమంలో పోలీసులు పకడ్బందీ భద్రతా చర్యలు తీసుకోవాలని లా అండ్ ఆర్డర్ విషయంలో అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ పోలీస్ అధికారులకు సూచించారు. ఈసంవత్సరం చేప ప్రసాదం పంపిణీ కోసం 1.5 లక్షల చేప పిల్లలను ఏర్పాటు చేసినట్లు ఫిషరీస్ డిపార్ట్మెంట్ అధికారులు తెలిపారు. చేప పిల్లల ఖర్చును నాంపల్లి ఎగ్జిబిషన్ సొసైటీ భరించాలని సూచించారు. వచ్చే భక్తులకు క్యూ లైన్ లో ఇబ్బందులు లేకుండా బారికేడ్లు ఏర్పాటు చేయాలని ,మహిళలకు వృద్ధులకు ప్రత్యేక క్యూ లైన్ ఏర్పాటు చేయాలని సూచించారు. వీఐపీ పాస్ లు లిమిట్ గా పె

# హనుమాన్ దేవాలయంలో చోరీ

కుల్కచర్ల కరపత్రం ప్రతినిధి మే 28

మంగళవారం రాత్రి దాస్య నాయక తాండ శివారులో ఉన్న హనుమాన్ దేవాలయంలో చోరీ జరిగిన ఘటన కుల్కచర్ల మండలం దాస్య నాయక్ తండలో చోటు చేసుకుంది.బుధ వారం కుల్కచర్ల ఎస్.ఐ రమేష్ తెలిపిన వివరాల ప్రకారం హనుమాన్ దేవాలయంలో 250 గ్రాముల వెండి హనుమాన్ విగ్రహము,ఒక అంప్లి ఫైర్ గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించడం జరిగింది అని దేవవత్ వెంకట్ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని వారు తెలిపారు.